A

అడల్ట్స్ ఓన్లీ కథ!

# పడమట సంధ్యారాగం

శివలెంక నాగ ఉదయలక్ష్మి

ఫోన్ రింగ్ అవడంతో చేతిలో వున్న పని ఆపేసి ఫోన్ తీసింది సంధ్య.

''హలో!''

అవతలినుంచి మగగొంతు!

''సంధ్యగారున్నారా?''

ఎంతో మర్యాదగా వుంది ఆ స్వరం.

''నేనేనండీ సంధ్యని''

''మీరూ!'' అంటూ ఆగిపోయింది సంధ్య.

''నాపేరు చంద్రశేఖర్''

''మీరు ఉత్తరం వ్రాసారుగా''

ఉత్తరం అనగానే గుర్తురాలేదు క్షణం సేపుసంధ్యకి.

''ఉత్తరమా? ఎవరికి వ్రాసాను?'' కంగారుగా అంది.

''అదేనండీ క్రితం వారం బ్యూరో యాడ్ చూసి మీరు నాకు లెటర్ వ్రాసారు గుర్తొచ్చిందా?''

కొంచెం విసుగు ధ్వనించింది అతని కంఠంలో

సంధ్య వెంటనే సర్దుకొని ''ఆ....గుర్తుకొచ్చిందండీ''

''ఐయామ్ వెరీసారీ''

''ఫరవాలేదు లెండి!'' చిన్నగా నవ్వుతూ చంద్రశేఖర్ సంధ్య వివరాలు అడుగుతున్నాడు.

అన్నింటికీ ఓపిగ్గా జవాబు చెప్పింది సంధ్య.

''అయితే ఇవాళ ఈవినింగ్ మనం కల్సుకొని మాట్లాడుకుంటే బాగుంటుందేమో!'' చంద్రశేఖర్ ప్రపోజల్ నచ్చినట్లుగా!



''మా యింటికి రండి'' సంధ్య ఆహ్వానించింది.

''ఊహు! ఆమె ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ నో- మనం ఇళ్లలో కల్సుకోవడం నాకిష్టం లేదు. ఒక వేళ ఇది సక్సెస్ కాకపోతే అందరినీ బాధ పెట్టిన వాళ్లం అవుతాం. మీ కభ్యంతరం లేకపోతే అలా ట్యాంక్‌బండ్ దగ్గరికి వెడదాం''

అతని కంఠం మృదువుగా, గంభీరంగా, ఆకర్షణగా వుంది.

కాదనలేని శక్తి 'సంధ్య' చేత 'సరే' అన్పించింది.

''సరిగ్గా ఐదుగంటలకు ట్యాంక్‌బండ్‌కి వచ్చేస్తాను. నేను లైట్ గ్రీన్ మారుతీ కారులో వస్తాను. నైట్ డ్రస్‌లో వస్తాను. ఓ.కె. బై''అంటూ ఫోన్ పెట్టేసిన చప్పుడు అవతలి వైపు నుండి వినిపించింది.

క్షణం సేపు సందిగ్ధంలో పడింది సంధ్య.

'వెళ్లాలా? వద్దా? ముక్కూ, ముఖం తెలియని అపరచితమైన వ్యక్తి దగ్గరికి వెళ్లడం'

ఎందుకో మనస్కరించడం లేదు.

అలా అని మానేద్దాం అంటే- అన్నయ్య, వదినల మధ్య పది రోజుల క్రితం జరిగిన సంభాషణ గుర్తుకొచ్చింది సంధ్యకి.

★ ★ ★

''సంధ్యా!''

మొక్కలకు నీళ్లు పోస్తున్న

సంధ్యకి పిలుపు వినగానే!

''వస్తున్నా అన్నయ్యా'' కొంగుకు చేతులు తుడుచుకుంటూ అన్నయ్య శంకరం ఎదురుగా కూర్చుంది.

''సంధ్యా శిరీష వెళ్లినప్పట్నుంచీ ఏమీ తోచడం లేదు కదూ!''

''ఔను అన్నయ్యా! ఇల్లంతా బోసిపోయింది. ఎప్పుడూ అల్లరి చేస్తూండేది. అక్కడెలా వుందో? అత్తగారు వాళ్లు ఎలా చూస్తున్నారో'' దిగులుగా ముఖం పెట్టిన సంధ్యకి కాఫీ ఇస్తూ-

''చాల్లే బడాయి. మీరు మరీనూ! పెళ్లయి అత్త వారింటికి మీ మేనకోడలు ఒక్కత్తి వెళ్లిందా ఏమిటి? మేం రాలేదూ అత్తవారింటికి''

మూతి త్రిప్పుకుంటున్న వదినగారి వంక చూసింది.

''సర్లే వదినా! అది చిన్న పిల్ల''సమర్థిస్తున్న సంధ్యవైపు చూస్తూ

''మేం మాత్రం మాపెళ్లప్పుడు పెద్దవాళ్ళమా ఏమిటి?'' పరిహాసంగా చూస్తున్న వదినగారి వంక కోపంగా చూసింది.

''సర్లేవోయ్ ఆకలేస్తోంది. ఏదైనా టిఫెన్ పెట్ట కూడదు''

వాతావరణం చల్లబరచేందుకు టాపిక్ మార్చాడు శంకరం.

''అలాగే'' అంటూ వంట యింట్లోకి దారి తీసింది అన్నపూర్ణ.

''సంధ్యా! నీతో ఒక విషయం మాట్లాడాలను కుంటున్నానమ్మా'' సంశయంగా ఆగాడు శంకరం.

''చెప్పన్నయ్యా ఆలోచనెందుకు?'' అంది సంధ్య.

''నీవు పెళ్లి చేస్కుంటే బాగుంటుందమ్మా''

''నాకా పెళ్లా!'' విచిత్రంగా, ఆశ్చర్యంగా అడిగింది సంధ్య.

''అవునమ్మా తప్పేముంది? నా మనసులో ఎప్పట్నుంచో ఈ ఆలోచన వుంది సంధ్యా, అమ్మా నాన్న వున్నన్ని రోజులు వాళ్లకి భయపడి చెప్పలేకపోయాను. ఎప్పుడో చిన్నప్పుడు జరిగిన పెళ్లి. అతనితో కాపురం చేయకుండానే విడాకుల తతంగం జరిగిపోయింది. నీకంటూ ఓ ప్రత్యేకమయిన జీవితం ఇంతకాలం నా పిల్లలకి పెళ్లి కాదేమోనని అమ్మ ఒప్పుకొనేది కాదు. ఆవిడ బ్రతికున్నంత కాలం నీగురించే ఆలోచించింది. ఇప్పుడు శిరీష పెళ్లి కూడా అయిపోయింది. నీగురించి ఆలోచించే బాధ్యత నాదే కదా'' తను చెప్పాల్సిన విషయం పూర్తయ్యాక సంధ్య వైపుచూశాడు శంకరం.

''అన్నయ్యా! ఈ వయసులో నాకు పెళ్లేమిటి? నీకు, వదినకు భారంగా వుంటే చెప్పు ఏ ఆశ్రమంలోనో చేరతాను'' సంధ్య కళ్లల్లో నీళ్లు.

''ఛ.ఛ.. అలా అనకు సంధ్యా! నీవు మాకు భారమయ్యావనికాదు. నేను వదిన పెద్దవాళ్లమయ్యాక నిన్ను సరిగా చూడగలమో లేదోనని సంశయం.

అంతేకాని నీవు మాకు భారమనుకుంటే ఇంత కాలం వూర్కొంటామా? చెప్పు.

నీ జీవితానికి ఓ ఆలంబన కావాలని శంకరం అనునయంగా చెప్పబోయాడు.

''ఏమిటన్నయ్యా. ఇప్పుడు ఈ వయసులో పెళ్లి చేసుకుని ఎవ్వరికీ న్యాయం చేకూర్చలేనేమోనని...''

సంధ్య మాట పూర్తి కాకుండానే

టిఫిన్ ప్లేట్ అందిస్తున్న అన్నపూర్ణ-

''చూడమ్మా. మీ అన్నయ్యకి నేనే చెప్పాను నీ జీవితానికి ఓ దారి చూపే బాధ్యత మీదేనని. నీ ఎదురుగా మేమిద్దరం అన్యోన్యంగా దాంపత్యం చేశాం. మా అమ్మాయి శిరీష పెళ్లి కూడా చేశాం. నీక్కూడా జీవితం మీద ఆశ వుంటుందని నాకు తెలుసు.

కానీ ఇంతకుముందే అత్తయ్యగారు, మామయ్యగారు ప్రపోజల్‌కి ఒప్పుకోలేదు. మాకంటే పెద్ద వాళ్లని ఎదిరించే సాహసం చేయలేకపోయాం. వాళ్లు సంప్రదాయ చట్టంలో ఇరుక్కుని వాళ్లకేవో సమస్యలు వస్తాయని వూహించుకున్నారు. వాళ్ల అభిప్రాయాలని గౌరవించక తప్పలేదు. ఇప్పుడు వాళ్లిద్దరూ లేరు. నీ జీవితంలో మళ్లీ వసంతం రావాలని, నీకూ భర్త, ఇల్లు, సంసారం కావాలని మేం కోరుకుంటున్నాం. అంతేకానీ మాకు వేరే ఉద్దేశ్యం లేదు సంధ్యా''

''వదినా! మా అమ్మకంటే నీ దగ్గరే నాకు చనువు ఎక్కువ. నా శ్రేయస్సుని కోరే మొదటి వ్యక్తివి నీవేనని నా నమ్మకం.

మీ ఇద్దరి యిష్టమే నా యిష్టం'' తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచింది సంధ్య.

ఆ సంభాషణ జరిగిన మర్నాడే ఆదివారం కావడంతో పేపర్ తిరగేస్తూంటే-

''వధువుకావలెను- వయసు 56 సంవత్సరాలు ఒక కుమార్తె పెళ్లయ్యి అమెరికాలో వుంది. భార్య చనిపోయింది. క్రింద ఫోన్ నెంబరు- పేరు చంద్రశేఖర్. చిరునామా'' ఆ ప్రకటన చూడగానే సంధ్యకి లెటర్ రాయాలన్పించింది. ఆలోచించకుండా వెంటనే తన వివరాలు తెలియజేస్తూ లెటర్ పోస్ట్ చేసింది. ఇంత తొందరగా సమాధానం వస్తుందని ఊహించలేదు సంధ్య.

''ఏమ్మా సంధ్యా! అలా నిలబడిపోయావ్'' వదిన పిలుపుతో ఈలోకంలోకి వచ్చింది సంధ్య.

వదినకి చెప్పకుండా చంద్రశేఖర్‌ని కలవడానికి మనసొప్పలేదు సంధ్యకి.

అన్నపూర్ణకి వివరాలన్నీ చెప్పేసింది సంధ్య.

అన్నపూర్ణ చాలా సంతోషించింది.

''వెళ్లు సంధ్యా! నీ జీవితం బాగుపడాలని, నీ

## చాలా తేలిక

**సినిమా ఇండస్ట్రీ అంటే అదో గ్లామర్ ప్రపంచం. సినీతారల పెర్ఫార్మెన్స్‌కన్నా వారి అందాల్ని తెరపై ఆరబోసి క్యాష్ చేసుకోవడం ఈమధ్యకాలంలో ఎక్కువైపోయింది. 'గ్లామర్‌గా కనిపించడం ఎంత అవసరమో, ఆ గ్లామర్‌తో ఛాన్స్‌లు కొట్టేసి ప్రేక్షకుల్ని మత్తెక్కించగలగాలి. గ్లామరస్‌గా తయారై ప్రేక్షకులు కోరుకునేలా నటించడానికి ఈతరం హీరోయిన్స్ చాలా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఈ లక్షణాల్ని నాలో ఉన్నాయి కాబట్టే ఈరంగానికొచ్చాను. ఖయామత్‌లో నటించే ఛాన్స్ కొట్టేసాను' అంటోంది కొత్త తార నేహాదుఫియా.**



సంతోషం నాకు చూడాలని ఉందమ్మా''

''అది కాదు వదినా ఈ వయసులో పెళ్ళంటే నాకు భయంగా వుంది. మీ మాట కాదనలేక ఒప్పుకున్నాను. అదీగాక అన్నయ్య వెడితే బాగుంటుందేమో..'' సందిగ్ధంగా ఆగిపోయింది సంధ్య.

''ఏం కాదు. ముందు నువ్వు వెళ్ళి కలుసుకో! అతని అభిప్రాయాలు నీకు నచ్చితే అన్నయ్య వెడతారు'' వదిన ప్రోత్సాహం భరోసా ఇవ్వాక సంధ్యకి ధైర్యం వచ్చింది. సాయంత్రం అయిదుకాగానే వదిన ఇచ్చిన చీర కట్టుకొని బయలుదేరేముందు వదినగారికి వంగి దండం పెట్టింది సంధ్య.

''శ్రీఘ్రమే కళ్యాణ ప్రాప్తిరస్తు''

అన్నపూర్ణ ఆశీర్వాదాన్ని అందుకుని బయలుదేరింది సంధ్య. పది నిమిషాల్లో ఆటోలో ట్యాంక్ బండ్‌కి చేరుకుంది.

★ ★ ★

చల్లనిగాలి, జంటలు జంటలుగా కూర్చొని ముచ్చట్లాడుతున్న దృశ్యాలు ప్రశాంతంగా మనస్సుని ఆహ్లాదపరుస్తున్నాయి.

పడమట అస్తమిస్తున్న సూర్యుడు-

''మేడమ్''

ఎవరో పిలిచినట్లయి వెనక్కి తిరిగింది సంధ్య.

వైట్ సఫారీ డ్రెస్, దూరంగా పార్క్ చేసి వున్న లైట్ గ్రీన్ మారుతీ కారు.

ఆయనే చంద్రశేఖర్ అన్పించింది సంధ్యకి.


''నా పేరు సంధ్య''

''నా పేరు చంద్రశేఖర్''

పరస్పర పరిచయాలు అయ్యాక చంద్రశేఖర్ ఎదురుగా బెంచీమీద కూర్చొని, ఆమెను కూడా కూర్చోమని సైగ చేశాడు.

''సంధ్యగారూ! నా గురించి మీకు చెబుతాను'' అంటూ వివరాలు చెప్పసాగాడు.

''నేను ఒక బ్యాంక్ ఆఫీసర్‌ని, ఇంకా రెండేళ్ళు మాత్రమే నా సర్వీసుంది. నా భార్య కళ్యాణి. మాకు ఒక్కతే కూతురు. పేరు ప్రత్యూష. ప్రత్యూషని ఇంజనీర్‌ని చేశాం. పెళ్ళి చేసాం. పెళ్ళయ్యాక భర్తతో అమెరికా వెళ్లిపోయింది. కళ్యాణి ఒకరోజు గుడినుంచీ వస్తూ యాక్సిడెంట్‌లో పోయింది. నా జీవితం ఒంటరిగా మిగిలిపోయింది. ఈ నాలుగు సంవత్సరాలు శూన్యంగా గడిచిపోయింది. మొన్నీమధ్య మా అమ్మాయి ప్రత్యూష వచ్చినప్పుడు నన్ను మళ్లీ పెళ్లి చేస్కోమని అడిగింది. అంతవరకూ నాకు ఆ ఆలోచనే రాలేదు. తప్పేమీ లేదని నన్ను సముదాయించి ఎంతో పెద్దరికంగా ఎన్నో ఉదాహరణలిచ్చి ఒప్పించింది.



## లోగుట్టు

కొన్ని సంఘటనలు ఒకరికి ఆనందాన్నిస్తే మరొకరికి విషాదాన్ని నింపుతాయి. సంజయ్‌లీలా భన్సాలీ కొత్తగా నిర్మిస్తున్న 'బాజీరావ్ మస్తానీ'చిత్రంలో నటించే ఛాన్స్ కొట్టేసానంటూ తెగ మురిసిపోయిన ఇషా డియోల్‌కి ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. టాలీవుడ్‌లో ఊపు ఊపుతున్న భూమిక ఈ ఛాన్స్ కొట్టేసింది. సల్మాన్‌ఖాన్ సిఫారసుతో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసిన ఇషా ఈ హఠాత్పరిణామంతో ఖంగుతింది.

ప్రత్యూష చెప్పాక నాక్కూడా అన్పించింది. పెళ్లి చేస్కుంటే ఎలావుంటుంది అని.

అందుకే పేపర్‌లో ప్రకటన ఇచ్చాను. ఇక మీ విషయాలు చెప్పండి''

సంధ్య కూడా తన పెళ్లి-విడాకుల గురించి తన కుటుంబం గురించి అన్నీ వివరంగా చెప్పింది.

''మీరు నాకు నచ్చారు సంధ్యగారూ!''

''మనిద్దరం ఇంచుమించు ఒకే పడవలో ప్రయాణిస్తున్నాం. నావైపు నుండి ఎలాంటి అభ్యంతరాలు లేవు''

మీకు నేను నచ్చానో లేదో అన్న సంశయంగా చూశాడు అతను.

''ఆహా! మీరు నచ్చకపోవడం గురించి నేను ఆలోచించడం లేదు. ఈ వయస్సులో పెళ్లంటే ఏ విధంగానూ న్యాయం చేకూర్చలేనేమో నని..'' సందిగ్ధంగా ఆగిపోయింది ఆమె.

సంధ్య అనుమానానికి ఫక్కున నవ్వాడు చంద్రశేఖర్.

''సంధ్యగారూ! మనస్సు నిత్యనూతనమైనది. నా ఉద్దేశ్యంలో మనిషికే వయసు మనసుకు కాదని నా అభిప్రాయం.

పెళ్లయ్యాక నా ఆలోచన కరెక్ట్- అని మీరే అంటారు.

ఓ.కె. ఆ సందేహాలన్నీ వదిలేయండి. మీ అన్నయ్యతో రేపొచ్చి మాట్లాడనా?''

''అలాగే'' అంటూ తలవూపింది సంధ్య.

★ ★ ★

శంకరం చంద్రశేఖర్ గురించి వాకబుచేసి సంధ్యని పొగుడుతూ, సంధ్య అదృష్టానికి మురిసిపోతూ వారం రోజుల్లో గుళ్లో పెళ్లి చేసేసాడు. పెళ్లయిన వెంటనే ఆ రోజే చంద్రశేఖర్ ఇంటికి వచ్చేసింది సంధ్య.

★ ★ ★

మంచి ఇల్లు, హోదా, డబ్బు, రూపం, గుణం వున్న చంద్రశేఖర్ భార్యకావటం నిజంగానే సంధ్యకి తను అదృష్టవంతురాలినని అన్పించింది.

''సంధ్యా! ఈ రోజు హోటల్ నుండి క్యారియర్ వస్తుంది. రాత్రికి వంట చేయొద్దు. ఇవిగో నీకోసం కొన్ని చీరె, నగలు అలంకరించుకొని రెడీగావుండు'' అని చెప్పి బయటకు వెళ్లిపోయాడు చంద్రశేఖర్.

సంధ్యకి భయంగా వుంది. పెళ్లంటూ చేసుకుంది కాని.. అతను అన్ని విషయాల్లో చాలా చురుగ్గా వున్నాడు ఒక బిడ్డకి తండ్రి లాగా లేడు.

తనకో ఇల్లు. తను ఎవ్వరి మీదా ఆధారపడి వుండకూడదని ఈ పెళ్లి చేసుకుంది. ఇక్కడి వాతావరణం చూస్తూంటే సంధ్యకి మనసులో దిగులు పట్టుకుంది. ఎలాగో సాయంత్రం వరకూ గడిపింది. లేచి స్నానం చేయాలి అనుకుంటూ ఉండగానే 'కాలింగ్ బెల్' మ్రోగింది.

'అమ్మో! వచ్చేసారు కాబోలు'

కంగారుగా వెళ్లి తలుపు తీసింది

ఎదురుగా! అన్నయ్య, వదిన.

'హమ్మయ్య' అని గుండెల మీద చేయి వేసుకుంది.

''ఏమ్మా మరదలా! ఉలిక్కిపడ్డావ్. మా అన్నయ్యగారనుకున్నావా?''

వదిన అన్నపూర్ణ పరిహాసమాడింది.

''ఛీ..ఫో..వదినా''

''పదమ్మా సంధ్యా! మనింట్లోనే ఈ కార్యక్రమం చేస్తానంటే అన్నయ్యగారు ఒప్పుకోలేదు''

సంధ్యకి చచ్చే సిగ్గేసింది.

''ఫో వదినా! మేము చిన్నపిల్లలమా ఏమిటి?''

''అదేమిటి సంధ్యా! నీ జీవితంలో నీకే ముచ్చట తీరలేదని నేను ప్రతి రోజు బాధపడేదాన్ని. ఈరోజు భగవంతుని దయవలన నీకు పెళ్లయ్యి, నీ జీవితానికి ఓ అర్థం ఏర్పడింది. పద-పద'' అంటూ బాత్‌రూమ్‌లోకి దారి

తీయించింది అన్నపూర్ణ.

ఛలోక్తులు, పరిహాసాల మధ్య అన్నపూర్ణ ఆడ బడుచుని అలంకరించి అద్దం ముందు కూర్చోబె ట్టింది.

క్షణం సేపు- సంధ్యకి తన రూపం తనకే కొత్తగా వెలిగిపోతున్నట్లు కనిపిస్తోంది.

చంద్రశేఖర్ తెచ్చిన చీరె, నగలు, తన ఒంటి మీద మధురంగా ఏవో మత్తుని కలిగిస్తున్నాయి.

''సంధ్యా! నిన్ను చూస్తూంటే నాదిష్టే తగులు తుందేమో!''

''చాల్లే వదినా! నువ్వు మరీనూ'' అంటూ వదినకు, అన్నయ్యకు నమస్కారాలు చేసింది. సంధ్యా వాళ్ల మాటల మధ్యలోనే వచ్చాడు చంద్రశే ఖర్.

అతను రాగానే శంకరం, అన్నపూర్ణ వెళ్లిపో యారు. సంధ్యకి తను ఒంటరిగా వున్నట్లుగా తోచింది క్షణం సేపు.

''సంధ్యా! ప్లీజ్- కొంచెం తలతుడుస్తావా?''

అప్పుడే స్నానం చేసి వచ్చినట్లుంది.

ఆ అభ్యర్థనలో చిరు ఆజ్ఞ మిళితయిపో యాయి.

ఏమీ కప్పుకోని ఛాతీమీద వెంట్రుకలు.

ఎందుకో సంధ్యకి బిడియంగా అన్పించింది.

''రావోయ్!''

ఈసారి తప్పలేదు.

మెల్లగా అతని దగ్గరికి వెళ్లి టవల్ తీసుకుని తుడవసాగింది.

''సంధ్యా! నీకెలావుందోకాని నీ రాకతో నా జీవి తంలో మళ్లీ నవవసంతం వచ్చినట్లుగా వుంది తెలుసా!''

తలవంచుకొని సంధ్య గుండెల్లో తల దాచు కుంటూ చెప్పసాగాడు చంద్రశేఖర్.

''నాకయితే ఈ ఒంటరితనం భరించలేక ఆత్మహత్య చేసుకోవాలి అన్పించేది. కళ్యాణితో పాతిక సంవత్సరాల వైవాహిక జీవితం గడిపాక, కూతురి పెళ్లి చేసి ఇంకా నాలో కోర్కెలున్నాయా? నా బ్రతుకు శూన్యమయిపోయిందని బాధప డ్డాను.

కానీ! నా చిట్టి తల్లి ప్రత్యూష ఒక స్నేహితురాలిగా, ఒక కూతురిగా నేను బాధపడే విషయాన్ని ఎంతో సున్నితంగా పరిష్కరించి ఈరోజు మనకీ ఆనం దాన్ని అందించింది. ఒక వయసు దాటాక భార్యకి మాత్రమే చెప్పుకోగలిగే విషయాలుంటాయి. అలాంటి పరిస్థి తుల్లో స్త్రీకయినా, పురుషుడికయినా ఒంటరి జీవితం దుర్భరం. కానీ ఆ దైవం ప్రత్యూషలో కనిపించింది''

ఆర్తిగా చెబుతూ సంధ్య గుండెల్లో తలదాచుకున్నాడు చంద్రశేఖర్.

ఆ క్షణం- సంధ్యలో తెలియని అలజడి-

మెల్లగా నడిపించి మంచం మీద కూర్చోబె ట్టాడు చంద్రశేఖర్.

గదంతా పరిమళాలతో- సువాసనలు వెదజల్లు తోంది చల్లనిగాలి. మత్తెక్కించే మల్లెపూలు.

ఇవన్నీ చూస్తూంటే, సంధ్య కళ్లు క్రిందకి వాలి పోయాయి.

చిన్నపిల్లవాడిలాగా స్వీట్ నోటికందిస్తూ సంధ్య ఒడిలో చేరాడు చంద్రశేఖర్.

అప్రయత్నంగా సంధ్య చేతులు అతని జుట్టుతో పెనవేసుకున్నాయి.

''సంధ్యా! తమకంగా- ఏదో పొందాలనే తపన. కావాలనే ఆవేశంగా అతని చేతులు ఆమెను బలంగా దగ్గరకు తీసుకున్నాయి.

ఆమె అధరాల్లోని తీయదనాలు అతని గుండెల్లో మధువులైపొంగి హద్దులు లేని వింత ప్రపంచంలోకి అడుగుపెట్టారు వాళ్లిద్దరూ.

క్షణం కూడా విడవని అతని చేతులు మెల్లగా, ఆమెలోని అణువణువునీ స్పృశిస్తున్నాయి.

ఆ స్పర్శలో ఏదో మధురానుభూతి. ఒక బల మైన రక్షణ నీకు నేనున్నాననే నిజమైన తోడు సంధ్యని నిలువనీయడం లేదు. ఆ ఆనందం పదే పదే కావాలని మనసు కోరుకుంటోంది.

అంబరాన్ని అందుకోవాలని ఆరాటపడే కెర టంలాగా ఆమె ఎద ఎగిసిపడుతోంది.

నిలవని మనసు- వయసుతో ప్రమేయం లేకుండా ఎన్నో యుగాల వియోగాల తర్వాత కలు సుకున్న ఒక మధురక్షణం ఒకరిలో ఒకరు లీనమ వ్వాలనే ప్రగాఢమైన వాంఛని వెలిబుచ్చుతోంది.

మంద్రంగా, వినసొంపుగా అతని గుస గుసలు.

ఆమెని ఉత్తేజపరుస్తూ ఆమె కనులు మత్తుగా వాలిపోతున్నాయి.

''సంధ్యా! ఈ రేయి తీయనిది కదూ!''

అతని ప్రశ్న.

''ఈ హాయి మరువలేనిది కూడా'' ఆమె జవాబు.

''కాలం కరిగిపోతోంది కదూ!'' అతనిలో బాధ.

''ఊహు''

''కాలం ఆగిపోతే బాగుంటుంది''

ఆమెలో ఆశ.

మనసులో నిక్షిప్తమైన కాంక్షలన్నీ చెలరేగి సంధ్యని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

అధరాలతో పోటీ పడుతూ ఆమె చెక్కిళ్లు రాగ రంజితం అయి ముద్దమందారంలాగా ఎర్రగా కంది పోయాయి.

కెంపుల్లాగా మెరిసే ఆమె ఒంపుల్లో గాఢంగా చుంబించాడు చంద్రశేఖర్.

ఆమెలో చిరు అలక.

''ప్..'' మెల్లగా అతని చెవిలో గుసగుసలుగా చెప్పింది.

చంద్రశేఖర్‌కి ఉద్వేగం- ఉత్సాహంతో ఆమె లోని ఆనందాన్ని సొంతం చేసుకుంటున్నాడు.

మనసు- మనసు కలసి శుభవేళ మౌనరాగాలు పాడుకుంటాయి కాబోలు. అందుకే వాళ్లకి కాలం తెలియలేదు.

రేయి కరిగిపోయింది.

పగలే- వెన్నెలగా మారిపోయింది.

ఒకరిలో- ఒకరు

తీయని స్వప్నం వచ్చిన తరువాత మెలకువ వచ్చినట్లు కళ్లు తెరచింది సంధ్య.

కిటికీలోంచి- సూర్యుడు పడమటకి అస్తమిస్తు న్నాడు. పడమటి సూర్యుడు తేజస్సుతో వెలిగిపో తున్నాడు.

నిజంగా పెళ్లిలో ఇంత మాధుర్యం వుందని అప్పుడే తెలిసింది సంధ్యకి.

పెళ్లికి ముందు చంద్రశేఖర్ అన్నమాటలు గుర్తుకొచ్చి సిగ్గుతో ముఖం ఎర్రబడింది సంధ్యకి.

నిద్రపోతున్న అతని నుదుట మీద నిశ్శబ్దంగా మెల్లగా చుంబించింది.

గట్టిగా అతని చేతులు పెనవేసుకున్నాయి.

''ఈ పగలు రేయిగా పండు వెన్నెలగా మారిన దేమి చెలి?'' మెల్లగా పాడుతున్నాడు చంద్రశేఖర్.

అతని పాటకి ప్రతిస్పందిస్తూ

''మీరు చెప్పినది నిజమేనండీ! అసలు భార్యా భర్తలు నిజమైన ఆనందాన్ని, అనుభూతిని మన స్ఫూర్తిగా అనుభవించేది ఈ వయసు లోనే. మనస్సుకి వయసుతో పనిలేదు''

ఆవేశంగా చెబుతున్న సంధ్య వంక ఆశ్చర్యంగా చూశాడు చంద్రశేఖర్.

''అవునవును. పడమట సంధ్యా రాగం చూడు. నీలాగే ఎలా వెలిగిపో తోందో. రేయిని కౌగలించుకోవాలని ఆరాటపడుతోంది కదూ!''

చంద్రశేఖర్ వంక తృప్తిగా చూస్తూ అతని ఎదలో ఒదిగిపోయింది సంధ్య.

☆

